క్లుప్తంగా

రోడ్డు నాణ్యత పరిశీలన

గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాం మండల కేంద్రంలో చేసిన సిమెంట్ రోడ్డు, కాలువల నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరులు, ఆర్అండ్‌బీ ఈఈ రామచంద్ర ఆదివారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించినదీ లేనిదీ క్షుణ్నంగా తనిఖీ చేశారు. వారి వెంట ఆర్అండ్‌బీ ఏఈ సుశీల తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సాలూరు: మండలంలోని పురోహితునివలస మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంతోపాటు 7,8,9 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అంజలీదేవి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 20వ తేదిలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు విద్యాశాఖ కమిషనర్ మరో అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట


పూజల్లో పాల్గొన్న రంగునాయుడు

మక్కువ: మండలంలోని డబ్బారివలస గ్రామంలో గ్రామస్తులు నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ మావుడి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతుల పాట్లు

సాలూరు రూరల్: మండలంలోని మొక్కజొన్న రైతులు ముందుగా విత్తనాలు వేసి అవస్థలు పడుతున్నారు. ముందస్తు వర్షాలతో సంతోషం వ్యక్తం చేసిన రైతులు కొంతమంది తొందరపడి మొక్కజొన్న విత్తనాలు, పత్తి విత్తనాలు విత్తి ప్రస్తుతం కాస్తున్న తీవ్రమైన ఎండలతో ఉడిచిన విత్తనాలు నాటుతాయోలేవోనని ఆందోళన చెందుతున్నారు. బోరుబావి అవకాశమున్న రైతులు నీళ్లు పెట్టుకుంటున్నారు. కూర్మరాజుపేట గ్రామంలో పలువురు రైతులు ముందస్తుగానే మొక్కజొన్నలు ఉడిచారు. వారం రోజులుగా వర్షం పడకపోవడంతో బోరుబా వి అవకాశం లేని రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. మరో నాలుగురోజులు ఇలాగే ఎండలు కాస్తే ముందుగా ఉడిచిన మొక్కజొన్నలు మరి నాటే పరిస్థితి ఉండదని రైతులు చెబుతున్నారు. ఈ విషయంలో వ్యవసాయ అధికారులు రైతులకు పంటలు వేసే సమయంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

ఎండీయూ వాహనాలను పునరుద్ధరించాలి

సీతానగరం: ప్రభుత్వం రద్దు చేసిన ఎండీయూ రేషన్ పంపిణీ వాహనాలను పునరుద్ధరించాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని పెదభోగిలి పంచాయతీ గ్రామాల్లో ఆదివారం వాహనాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఏర్పాటు చేసిన ఎండీఎం వాహన విధానంలో రేషన్ వినియోగదారులకు సరుకులు సకాలంలో సరుకులు పంపిణీ చేయడంతో పాటు కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిందన్నారు. అంతటి సేవలందించే వాహనా లను రద్దు చేయడం దురుద్దేశపూర్వకమేనన్నారు. రద్దు చేసిన వాహనాలను పునరుద్ధరించి ఇంటింటి కీ సరుకులు పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేట్టాలని కోరారు.

పార్టీ బలోపేతానికి అంకిత భావంతో కృషి చేయాలి



- ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతి

పాలకొండ రూరల్: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి పట్టణ, మండల, నియోజకవర్గ అనుబంధ విభాగాలకు చెందిన నూతన కమిటీల అధ్యక్షులు, సభ్యులు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వెలువడిన పాలకొండ పట్టణ, మండల కమిటీ సభ్యుల పేర్లను ఆదివారం ప్రకటించారు. మండల పార్టీ అధ్యక్షుడిగా కనపాక సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా గవర దర్గారావు, లావేటి శ్యాంబాబులను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా వంజరాపు కొండలరావు, రౌతు వాసుదేవరావు, నిమ్మక జనార్ధనరావు, మొయ్యి లక్ష్మిలకు బాధ్యతలు అప్పగించారు. కార్యదర్శులుగా ద్వారపూడి చిన్న అప్పలనాయుడు, యందవ కరుణాకరరావు, బలగ మన్మధరావు, సింగంవలస మంగామణి, వారాడ నాగేంద్ర నియమితులయ్యారు.

కార్యనిర్వాహక సభ్యులుగా....

శాసపు రాజగోపాల్, ఆరిక రామారావు, నేరడబిల్లి రమేష్, బిడ్డిక వెంకయ్య, గుంటుపల్లి కృష్ణ, మామిడి రమేష్, బచ్చల రాము, మజ్జి దుర్గారావు, బత్తిన రమణ, వారాడ చంద్రశేఖర్, ఇప్పిలి ఆదిబాబు, గార బలరామనాయుడు, బొత్స శ్రీనివాసరావు, అంపిలి రాజరత్నం, నేరళ్ల దుర్గాప్రసాద్, వావిలపల్లి దుర్గం నాయుడు, అనుగోలు రాంబాబు, పాసినపల్లి ముకుంధరావు, కనుగుల భగవాన్, బలివాడ లక్ష్మి, రుంజల పోలీసు, అల్లుబిల్లి బుల్లిబాబు, బొత్స వెంకటరమణ, వండాన జనార్ధనరావు, గుణుపూరు వీరయ్య, బెజ్జిపురపు అప్పారావు, బొంతు బంగారునాయుడు, కొండగొర్రి భుజంగరావు, సతివాడ నారాయణరావు, యాళ్ల రాజశేఖర్, రణస్థలం సత్తిబాబు, కోట గజేంద్రరావు, కరణం భాస్కరరావు, పడాల రామచంద్ర, నల్లి నాగభూషణరావు, వావిలపల్లి కృష్ణంనాయుడు, కోట కృష్ణంనాయుడు, పైల వాసు, తట్టికళ్ల భుజంగరావు, గులివిందల రామచంద్రి నాయుడు, పి.వాసు, నేతన బాబాజీ, వావిలపల్లి రాజేష్, తంపర అప్పలనాయుడు, పైల తిరుపతి, కోరంగి సురేష్, చింతా రాజేష్, వాంద్రాసి జనార్ధనరావు, ఆరిక బాబురావు, ఊలక సింహాచలం, ఆరిక విశ్వనాథం, చిలకల రామకృష్ణ, తదితరులను నియమించినట్లు తెలిపారు.

పట్టణ కమిటీ సభ్యులు వీరే..

పాలకొండ నగరపంచాయతీ పరిధిలో పట్టణ అధ్యక్షుడిగా వెలమల మన్మధరావు, ఉపాధ్యక్షులుగా రౌతు హనుమంతురావు, యందవ మరియదాసు, ప్రధాన కార్యదర్శులుగా కోడెం విజయకుమార్, తూముల లక్ష్మణరావు, పల్లా భాను, కిల్లారి మోహనరావులను నియమించారు. కార్యదర్శులుగా భాసూరు కాంతారావు, దుంపల రమేష్ (చిన్ని), పల్లి లక్ష్మంనాయుడు, మిడితాన సూర్యనారాయణ, కర్రోతు లక్ష్మి.. కార్యనిర్వాహక సభ్యులుగా రెడ్డి కేశవరావు, సుంకరి ధర్మ, ముదిల గోవింద, తూతిక శంకరరావు, టేకి రామకృష్ణ, మజ్జి శేఖర్, కరణం రవి, గద్దె చిన్నంనాయుడు, శివ్వాల గణపతి, బుక్కూరు దుర్గారావు, కొండదాడి విజయ్‌కుమార్, పాట్నూరు దాలినాయుడు, కొండదాడి రామ్మోహన్, బలగ బలరాం, గుండు శ్రీనివాసరావు, నీలాపు వేణు నాయుడు నియమితులయ్యారు. వీరి నియామకం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైంది.

రానున్నది మన ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్యే కళావతి

భామిని: రానున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని.. ఈ విషయంలో ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని బాలేరులో వైఎస్సార్‌సీపీ మండల నూతన కమిటీ సభ్యులతో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. మండల ఉపాధ్యక్షుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కొత్తకోట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పిన్నింటి హరిబాబు, పతివాడ పగడాలమ్మలను అభినందించారు. పార్టీ పదవులు మారుతూ ఉంటాయని, అన్ని వర్గాలకు కలుపుకుని వెళ్లాలనే ధ్యేయంతో నూతన నియామకాలు చేపట్టారన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చాలన్నారు. పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని.. మరిన్ని కొత్త పదవులు రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బాలేరు ఎంపీటీసీ సభ్యురాలు పాలక ఉషారాణి, బాలేరు, నల్లరాయిగూడ సర్పంచ్‌లు జామి ప్రభాకర్, బిడ్డికి గౌయింతి, మాజీ రాష్ట్ర డైరెక్టర్ మేడిబోయిన శ్రీవేణి, గెల్లంకి రమేష్, దామోదర కంతయ్య, ఓడ రమణమూర్తి, ఎం.చలపతి, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అనుబంధ విభాగ అధ్యక్షులు..	
యువజన విభాగం	పొట్నూరు లక్ష్మణరావు
మహిళా విభాగం	గోగుల కల్యాణి
రైతు విభాగం	కోరాడ సూర్యనారాయణ బాబు
బీసీ సెల్	తాడేల జ్ఞానానందం
ఎస్సీ సెల్	జంపు కన్నతల్లి
ఎస్టీ సెల్	నిమ్మక కాంతారావు
క్రిస్టియన్ మైనార్టీ సెల్	కళింగ ప్రేమభూషణం
విద్యార్థి విభాగం	బెవర భార్గవనాయుడు
పంచాయతీరాజ్ విభాగం	రణస్థలం రాంబాబు
మున్సిపాల్టీ విభాగం	కడగల వెంకటరమణ
ఆర్టీఐ విభాగం	రంబ శ్రీనివాసరావు
వలంటీర్స్ విభాగం	సీరాపు గురివినాయుడు
గ్రీవెన్స్ విభాగం	లోలుగు విశ్వేశ్వరరావు
వాణిజ్య విభాగం	బోగి మణిక్య చంద్రశేఖర్
వీవర్స్ విభాగం	కొల్ల రాము
వైఎస్సార్ టీయూసీ	బొడ్డేపల్లి శ్రీనివాసరావు
అంగనవాడీ విభాగం	పాండ్రంకి హైమావతి
సాంస్కృతి విభాగం	సవర చెంచయ్య
సోషల్ మీడియా విభాగం	కుండంగి సింహాచలం
ఐటీ విభాగం	ఉదయాన శివప్రసాద్
దివ్యాంగ విభాగం	సిర్లి రాము
ప్రచార విభాగం	నీలాపు శ్రీనివాసరావు
బూత్ కమిటీల విభాగం	దమలపాటి ఉమామహేశ్వరావు
ఇంటలెక్చువల్ ఫోరం	కర్రి గోవిందరావు


నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కళావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు

గొయ్యి పూడ్చరూ..


ఏబీ రోడ్డుపై ఏర్పడిన గొయ్యి

భామిని: మండల కేంద్రంలోని ఏబీ రోడ్డు అధ్వానంగా తయారైంది. ఎక్కడబడితే అక్కడ గోతులేర్పడడంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలోకి ప్రవేశించే చోట పెద్ద పెద్ద గోతులున్నాయి. ఇటీవల గోతులను మట్టితో కప్పినప్పటికీ.. వర్షాలకు మళ్లీ గోతులు దర్శనమిస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గ్రామస్తుల శ్రమదానం

పార్వతీపురం రూరల్: మండలంలోని పెద మరికి గ్రామం మీదుగా ఒడిశా ప్రాంతాలకు రాకపోకలు నిరంతరం జరుగుతుంటాయి. ఈ క్రమంలో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఈ రహదారిపై పలుచోట్ల మలుపు ల్లో దట్టంగా తుప్పలు, డొంకలు ఏర్పడడంతో ఇటీవల ఎదురుగా వస్తున్న వాహనాలను అంచనా వేయలేని స్థితిలో అనేక మంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారు. అలాగే కొందరు ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు మలుపుల వద్ద దట్టంగా ఏర్పడిన తుప్పలు, డొంకలను రోడ్డుకు ఇరువైపులా తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు. దీనికి అధికారుల నుంచి స్పందన కరువవడంతో చేసేది లేక స్థానిక గ్రామస్తులు స్వచ్ఛందంగా ఆదివారం ముందుకు వచ్చి మలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన తుప్పలు, డొంకలను తొలగించి శ్రమదానం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సురక్షితమైన రహదారులుగా తీర్చిదిద్దాలని, అలాగే మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరంలో 69 మంది వైద్యపరీక్షలు

సీతానగరం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శంకర్ ఫౌండేషన్ క్యాంప్ కోఆర్డినేటర్ వెంకట రమణ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్రవైద్యశిబిరంలో 69 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు వెంకటరమణ మాట్లాడుతూ శంకర్‌ఫౌండేషన్,పార్వతీపురం మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో గ్రామాల్లో కంటి వ్యాధుల నివారణకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అంధత్వ నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శంకర్‌ఫౌండేషన్ కంటి వైద్యుడు డాక్టర్ జాక్సన్ మాట్లాడుతూ ఉచిత నేత్ర వైద్యశిబిరంలో 69 మందికి కంటి రోగాలతో ఇబ్బందులు పడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి 41 మందికి కంటికి శస్త్ర చికిత్సలు చేయడానికి సిద్ధం చేశామన్నారు. వారందరికీ విశాఖపట్నంలో శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, పలుగ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న నేత్రవైద్యుడు జాక్సన్

రేషన్ వాహనాలు పునరుద్ధరించాలి

పాచిపెంట: రేషన్ వాహనాలు పునరుద్ధరించి ఇంటింటికి రేషన్ పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని పద్మాపురం గ్రామంలో ఆదివారం స్థానిక ప్రజలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీయూ వాహనాలు రద్దు చేయడం వల్ల గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రేషన్ తీసుకోవడానికి సుమారు నాలుగైదు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని రేషన్ వాహనాలను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు శెట్టి త్రినాథరావు, కంట నారాయణ పాల్గొన్నారు.



- ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు..



పాలకొండ పట్టణ పరిధిలోని రక్షిత పథకాలకు తాగునీరు సరఫరా చేసే మోటార్లకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ (అంపిలి వద్ద ఉన్నది) పాడవ్వడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. నగర కమిషనర్ రత్నరాజు సూచనలతో ఏఈ దేవీప్రసాద్ విషయాన్ని ట్రాన్స్‌కో ఏఈ శ్యామ్‌సుందర్‌కు తెలియజేయడంతో ఆదివారం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో లైన్ ఇన్‌స్పెక్టర్ బత్తిరన జీవరత్నం, పడాల సాయి, పి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.- పాలకొండ రూరల్

- అసిరితల్లి ఆలయ వార్షికోత్సవం..



పాలకొండ పట్టణ పరిధిలోని రక్షిత పథకాలకు తాగునీరు సరఫరా చేసే మోటార్లకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ (అంపిలి వద్ద ఉన్నది) పాడవ్వడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. నగర కమిషనర్ రత్నరాజు సూచనలతో ఏఈ దేవీప్రసాద్ విషయాన్ని ట్రాన్స్‌కో ఏఈ శ్యామ్‌సుందర్‌కు తెలియజేయడంతో ఆదివారం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో లైన్ ఇన్‌స్పెక్టర్ బత్తిరన జీవరత్నం, పడాల సాయి, పి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.- పాలకొండ రూరల్

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

సీతంపేట: గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేయనున్నట్లు ఆ శాఖ కార్యదర్శి వీవీజీ శంకరరావు అన్నారు. ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పుస్తకాలు, రికార్డులను పరిశీలించారు. నిరుద్యోగులు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు ఉన్నాయా..? ఇంకా అవసరం ఉన్నవాటి గురించి అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీ ముందు షాపింగ్ కాంప్లెక్స్ ఉండడంతో రహదారి లేదని గ్రంథాలయాధికారి బబ్బూరు గణేష్‌బాబు కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు.


రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాలయాల కార్యదర్శి శంకరరావు

కార్యకర్తలకు అండగా ఉంటా..

- మాజీ ఎమ్మెల్యే కళావతి

భామిని: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి అండగా ఉంటామని పాలకొండ మాజీ శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతి అన్నారు. సొలికిరి గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొత్తకోట ఆంజనేయులు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కళావతి వైస్ ఎంపీపీ బోన గడ్డి ధర్మారావు, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు మజ్జి మోహన్‌బాబుతో కలిసి ఆదివారం ఆయన్ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనబెట్టి డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కూటమి నాయకుల అకృత్యాలను ఎదుర్కోవడంలో ముందుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఆమెతో పాటు పార్టీ నాయకులు పిన్నింటి హరిబాబు, కాగితాపల్లి కృష్ణారావు, పతివాడ పగడాలమ్మ, అంగూరు వైకుంటరావు, కొవ్వాడ చిరంజీవులున్నారు.


ఆంజనేయులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కళావతి

వర్షాలు కురవక అవస్థలు


గొట్టివలసలో వరి నారుమడిని సిద్ధం చేసిన దృశ్యం

గరుగుబిల్లి: వర్షాలు కురవకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. నైరుతి రుతుపవనాల కాలం వచ్చిన తర్వాత కూడా వర్షాలు అంతగా లేని ప్రస్తుత పరిస్థితుల్లో సాగు కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో అడపాదడపా కురిసిన వర్షాలకు మండలంలోని గరుగుబిల్లి, పెద్దూరు, గొట్టివలస, దళాయివలస, ఉల్లిబద్ర, చినగుడబ తదితర మెట్టు ప్రాంతాల్లో గోగు పంట వేశారు. ప్రస్తుతం ఎండల తీవ్రతకు ఆ పంటలు కూడా ఎండిపోతున్నాయని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఖరీఫ్ సాగుకు కొన్నిచోట్ల రైతులు పొలాలు సిద్ధం చేయగా వర్షాల తడి కోసం ఎదురుచూస్తున్నారు. వాన పడితే వరినారు మడిలో విత్తనాలు వేద్దామని చూస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎప్పుడు ఎక్కడ వర్షం కురుస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొనడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు.

పొంచి ఉన్న వ్యాధుల ముప్పు..


కొత్తవీధి కూడలిలో క్రైస్తవ ప్రార్థనా మందిరం వద్ద పరిస్థితి ఇలా..


నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ ఇలా..

పాలకొండ రూరల్: ఓ వైపు వర్షాలు.. మరోవైపు పారిశుధ్య లోపాలు.. వెరసి మూకుమ్మడిగా ప్రజలపై వ్యాధులు పంజా విసిరే ప్రమాదం ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఈ సమయంలో పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేయకుంటే ప్రజారోగ్య పరిరక్షణ గాడి తప్పుతుందని సూచిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర పేరిట హడావిడి చేస్తున్న యంత్రాంగానికి కళ్ల ముందే పేరుకుపోతున్న చెత్త కుప్పలు కనిపించకపోవడం దారుణమనే చెప్పాలి. ముఖ్య కూడళ్ల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో సిబ్బంది అలసత్వం వహిస్తున్నారు. ముఖ్యంగా నగర పంచాయతీ పరిధిలోని పెద్దకాపువీధి – గారమ్మ కాలనీల మధ్య గల ఉన్న వంతెన దిగువన స్థానికులు వేస్తున్న చెత్త కారణంగా ఆ ప్రాంతం దుర్గంధభరితంగా మారింది. ఈ కాలువను ఆనుకుని ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వేలాది మంది ప్రజలు ఇక్కడ నివశిస్తున్నారు. కోమటిపేట – గొల్లవీధి కూడలిలో గల చర్చి వద్ద, బద్దుకుమ్మవీధి అంగనవాడీ కేంద్రం వద్ద, ఫైర్‌స్టేషన్ వెనుక భాగంలో, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద, చీమల వీధి కూడలి, నగర కార్యాలయ ప్రాంగణం, వీవర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడే చెత్త పేరుకుపోయింది. ప్రస్తుత సీజన్‌లో ముందస్తుగా మేలుకోకుంటే సమస్యలు తప్పవని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.


గారమ్మకాలనీ సమీపంలో కాలువలో పేరుకుపోయిన మురుగు


బద్దుకుమ్మర వీధి అంగనవాడీ కేంద్రం వద్ద పేరుకుపోయిన చెత్త


ఐసీడీఎస్ కార్యాలయ ప్రాంగణంలో పేరకుపోయిన చెత్త, వ్యర్థాలు

దరఖాస్తుల ఆహ్వానం

భామిని: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 6, 7, 8, 9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లుతో పాటు ప్రథమ ఇంటర్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్. శివకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకుంటే.. అదే నెల 24న పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 95420 78996 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.